క్లుప్తంగా

కారు అద్దాలు ధ్వంసం చేసి.. చోరీకి యత్నం



నాదెండ్ల: ఇంటి ముందు నిలిపి ఉంచిన కారు అద్దాలను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి కారులోని వస్తువుల చోరీకి యత్నించిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. పెదపల్లి సాంబశివరావు ఎండుగుంపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తుంటాడు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లి సాయంత్రానికి తిరిగి వచ్చి పశువుల ఆసుపత్రి ఎదురు ఉన్న చెట్టు కింద కారు నిలిపాడు. అయితే సోమవారం ఉదయం కారు వెనుక అద్దాలు ధ్వంసం చేసి డోర్లు తెరిచి ఉండటాన్ని గుర్తించాడు. కారులో విలువైన వస్తువుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు.

పాముకాటుతో రైతు మృతి



ఈపూరు: పాముకాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొచ్చర్ల గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన తన్నీరు శివయ్య (55) పొలం పనులు చేస్తుండగా పాము కరిచింది. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కొచ్చర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు సంతానం.

మంచినీటి చెరువులకు సాగర్ జలాలు

చిలకలూరిపేట: పట్టణ ప్రజలకు మంచినీరు సరఫరా చేసే చెరువుల్లో జలాలు అడుగంటిన నేపథ్యంలో మంత్రి విడదల రజిని చొరవతో సాగర్ జలాలు విడుదల చేసినట్లు ఎన్ఎస్పీ కెనాల్స్ డీఈఈ ఉమాశంకర్ తెలిపారు. ఏపీ, తెలంగాణా రాష్ట్రాల ఈఎన్సీల సమక్షంలో 4.2 టీఎంసీ నీటిని విడుదల చేసినట్లు, ఎన్ఎస్పీ పెన్నార్ చిలకలూరిపేట మేజర్ ద్వారా మంగళవారం మధ్యాహ్నానికి సాగర్ జలాలు చిలకలూరిపేట చెరువులకు చేరుకోవడం ప్రారంభమౌతుందని వెల్లడించారు.

ఉద్యోగం నుంచి రిలీవ్ చేయలేదని..

ఈపూరు: ఉద్యోగ బాధ్యతల నుంచి రిలీవ్ చేయలేదని మండలంలోని ఇనిమెళ్ల సచివాలయ ఉద్యోగి విషపదార్థం తిన్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. . ఇనిమెళ్ల సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న అవినాష్ సాధారణ బదిలీలో భాగంగా చిలకలూరిపేటకు బదిలీ అయ్యాడు. అయితే వారం రోజుల నుంచి తనను ఎంపీడీవో రిలీవ్ చేయడం లేదని మనస్తాపం చెంది విషపదార్థం సేకరించడంతో వెంటనే కార్యాలయ సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి ప్రమాదం ఏమీ లేదని వైద్యులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రంగనాయకులును వివరణ కోరగా సిబ్బంది తక్కువగా ఉన్నందున రిలీవ్ చేయడం ఆలస్యమైందని, రెండుమూడు రోజుల్లో రిలీవ్ చేస్తామని వివరించారు.

ప్రభుత్వ ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలి



యడ్లపాడు: విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో తమ నైపుణ్యాలను పెంచుకోవడం విద్యార్థుల బాధ్యత అని ఆర్కిటెక్చర్ షేక్ జబ్బార్ చెప్పారు. మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చిలకలూరి పేటకు చెందిన ఉమర్ కుమారుడు ఎన్నారై షేక్ సులామాన్ రూ.50 వేల విలువైన కంప్యూటర్ సెట్ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు సాంకేతిక రంగంలో అగ్రస్థానంలో ఉన్న నోకియా, కొడాక్ వంటి సంస్థలు తమ ఉత్పత్తుల పట్ల అప్డేట్ చేసుకోకపోవడంతో నేడు కనుమరగయ్యాయని కాబట్టి విద్యపట్ల విద్యార్థులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు. న్యాయవాది ఎం.భానుప్రసాద్ మాట్లాడుతూ కలం, పుస్తకం, విద్యార్థి, ఉపాధ్యాయుడు చరిత్ర గతిని మార్చే ఆయుధాలని అభివర్ణించారు. ప్రతిరంగంలోనూ మంచి, చెడు వెలుగు నీడలా ఉంటాయని, చీకటిని వీడి వెలుగువైపు పయనించేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అనంతరం యుఎస్ఏకు చెందిన కోడరేపో సంస్థ డైరెక్టర్ సులేమాన్ అందించిన కంప్యూటర్ను హెచ్ఎం ఎ.వెంకటాద్రికి అందించారు. ఈ సందర్భంగా సులేమాన్ సోదరుడు జబ్బార్ను ఉపాధ్యాయులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షకులు షేక్ సాధిక్, షేక్ సైదా బాషా, ఉపాధ్యాయులు అబ్బరాజు ప్రసాద్, చెంచేశ్వర్లు, భాజాబలి, శివనాగేశ్వర రావు, ఎలీషా, రమాదేవి, రీటా, రామాంజనేశ్వరి ఉన్నారు.

ప్రజల బాధలు తెలిసిన ముఖ్యమంత్రి జగనన్న

- మంత్రి విడదల రజిని
- నాదెండ్లలో గడప గడపకు మన ప్రభుత్వం

నాదెండ్ల: ప్రజల బాధలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరిస్తూ వినూత్న పథకాలతో ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని దరిచేరుస్తున్న ప్రజా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. నాదెండ్ల గ్రామంలో సోమవారం నాలుగో రోజు 4, 5, 13, 14 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రామాపురం కాలనీలోని రామాలయం, విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలనలో సంక్షేమ పథకాల అమల్లో చరిత్ర సృష్టించిన నాయకుడు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్రెడ్డి అని అన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో అన్ని పదవుల్లో మహిళా సాధికారత సాధించేలా అడుగులు వేయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో, ఇతర



సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి విడదల రజిని

ప్రభుత్వ పదవుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించారన్నారు. దీంతో ఆయా వర్గాలకు పాలనలో భాగస్వామ్యం లభించిందన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు కావల్సిన ప్రతి పథకాన్ని ఇంటి ముంగిటకే అమలు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, విద్యాదీవెన, విద్యా వసతి, వైఎస్సార్ ఆసరా, చేయూత, వాహనమిత్ర, లానేస్తం వంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల్లో సంతోషాలు అందించారన్నారు. విద్య, వైద్య రంగాల్లో రాష్ట్రంలోనే స్వర్ణ యుగం ఆవిష్కృతమైందన్నారు. ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు మన రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలను గమనిస్తూ, వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విజయవంతమైన పాలనకు నిదర్శనమన్నారు. సుపరిపాలన, సంక్షేమ పథకాలు నిరంతరం సాగేందుకు ప్రజలు ఆశీస్సులందించాలని కోరారు.

సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభం

గ్రామంలోని రామాపురం కాలనీలో రూ.49.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను సోమవారం ఆమె ప్రారంభించారు. నాదెండ్ల ఐసీడీఎస్ కార్యాలయంలో రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. అనంతరం మంత్రి విడదల రజినిని సీడీపీవో కాంతకుమారి, సూపర్వైజర్లు, అంగన్వాడీలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ మస్తాన్రావు, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, మార్కెట్ యార్డు చైర్మన్ రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ విడదల గోపీనాథ్, గణపవరం, నాదెండ్ల సొసైటీ చైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, మద్దూరి కోటిరెడ్డి, ఎంపీటీసీలు యల్లారావు, కుంభా అంకమ్మ, దావల ఏసమ్మ, ఏలియ్య, కె రామకృష్ణయ్య, దార్ల వరమేశ్వరరావు, కొరివి లక్ష్మయ్య, కాండ్రు శేషయ్య, చెంచురాజు, అలా శివగోపీ, కోనేటి నాగయ్య, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, సింగారెడ్డి కోటిరెడ్డి, కోయలమూడి సాంబశివరావు, పఠాన్ సుభాని, రత్తయ్య, పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల సీతారామిరెడ్డి, స్వీవారెడ్డి, మాలె వెంకటస్వామి, చేరెడ్డి వెంకటరెడ్డి, రత్తయ్య, గుత్తా యామలయ్య పాల్గొన్నారు.

నేడు, రేపు ఉపాధ్యాయులకు కాంప్లెక్స్స్థాయి శిక్షణ

యడ్లపాడు: మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు సబ్జెక్టు వైజ్ స్కూల్ కాంప్లెక్స్స్థాయి శిక్షణ తరగతులు మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు యడ్లపాడు ఎంఈవో-1 నాగరత్నం తెలిపారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు భాష పండిట్, అలాగే ఇతర సబ్జెక్లను బోధించే ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణ తరగతులకు తప్పక హాజరుకావాలన్నారు. సబ్జెక్టుల వారీగా విభజించి వేర్వేరు పాఠశాలల్లో ఈ శిక్షణ తరగతులు అందిస్తున్నట్లు వెల్లడించారు. 25వ తేదీన తెలుగు ఉపాధ్యాయులు యడ్లపాడు మండలం జెడ్పీ హైస్కూల్లోనూ, గణితం వారికి చిలకలూరిపేట శారద జెడ్పీలోనూ, బయాలజికల్ సైన్స్ వారు నాదెండ్ల జెడ్పీ హైస్కూల్కు హాజరు కావాలన్నా రు. 26న ఇంగ్లిష్ టీచర్లు యడ్లపాడు మండలంలోని ఉన్నవ జెడ్పీ హైస్కూల్లోనూ, ఫిజికల్ సైన్స్ వారికి చిలకలూరిపేట పట్టణంలోని బీఆర్ఏజీ మున్సిపల్ హైస్కూల్, హిందీ టీచర్లకు నాదెండ్ల మండలం సాతులూరులోని జెడ్పీహైస్కూల్లో శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఉర్దూ భాష టీచర్లు గతేడాది ఎక్కడైతే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారో అదేచోటుకు వారు హాజరు కావాలన్నారు.

జాషువా కవితలు సామాజిక చైతన్య వీచికలు



గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండలో నివాళులర్పిస్తున్న జాషువా సాంస్కృతిక సమాఖ్య సభ్యులు



చిలకలూరిపేటలో జాషువా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

- కవికోకిల గుర్రం జాషువాకు ఘన నివాళి
- నివాళి అర్పించిన వినుకొండ ఎమ్మెల్యే

వినుకొండ(నూజెండ్ల): పద్మభూషణ్, కళాప్రపూర్ణ, కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం వద్ద గల గుర్రం జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి కార్జునరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం జాషువా మన వినుకొండ ప్రాంతంలో జన్మించడం మన అదృష్టమన్నారు. జాషువా గొంతెత్తి పద్యా లు పాడితే పండిత వర్గం వారు కూడా మెచ్చుకోకుండా ఉండలేరని, తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేశారన్నారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుపడిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అని అన్నారు. తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నవయుగ కవిచక్రవర్తి మహాకవి గుర్రం జాషువా 52వ వర్ధంతి కార్యక్రమాలు వినుకొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జాషువా కళాప్రాంగణం వద్ద గుర్రం జాషువా కాంస్య విగ్రహానికి పలు పార్టీల నాయకులు, కవులు, కళాకారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాషువా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు చిలకల జాన్సుందర రావు ఆధ్వర్యంలో నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాఖ్య కమిటీ సభ్యులు రెడ్డిబోయిన ప్రసన్న, జి.కమలారాం, బి.రవికుమార్, మందా వెంకట్రావు, పిడుగు విజయ్, దేవ, లక్ష్మయ్య పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఐ ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమం సందర్భంగా సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: జాషువా కవితలు సమాజ చైతన్య వీచికలు అని సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావు చెప్పారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక, జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పీవీ సుబ్బారావు మాట్లాడుతూ మహోన్నత వ్యక్తిత్వం కలిగిన జాషువా మూఢాచారాలపై తిరుగుబాటు చేసి సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప కవి అని కొనియాడారు. అంటరానితనానికి వ్యతిరేకంగా ఆయన జీవితం కొనసాగిందని పేర్కొన్నారు. పద్య రచనల ద్వారా సమాజ చైతన్యానికి కృషి చేసిన నవయుగ కవి చక్రవర్తి అని పేర్కొన్నారు. గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్ మహల్ వంటి రచనలు చేశారని చెప్పారు. ఆయన జీవితం ఎందరో అభ్యుదయ కవులకు ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. ఆయన రచనలకు గాను అనేక పురస్కారాలు లభించాయని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర అధికార భాష సంఘ సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, గోరంట్ల నారాయణ, మద్దుల వెంకట కోటయ్య, విన్సెంట్పాల్, గ్రంథాలయ ఇన్ఛార్జి అధికారి డి వీరాజు పాల్గొన్నారు.



నరసరావుపేటలో జాషువా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, అభిమానులు

నరసరావుపేటలో...

నరసరావుపేట: నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతిని వైఎస్సార్సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పల్నాడు రోడ్డులోని జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా మాట్లాడుతూ గుర్రం జాషువా రచించిన గ్రంథాలు ఫిరదౌసి, క్రీస్తు చరిత్ర, గబ్బిలం బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. జాషువా 1971 జూలై 24 తేదీన మృతి చెందారన్నారు. రిటైర్డ్ డెప్యూటీ కలెక్టర్ జి.అచ్యుతరావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా సభ్యులు మల్లెల అశోక్, పట్టణ బాప్టిస్టు చర్చి అధ్యక్షులు పంగులూరు విజయ్ కుమార్, మైలేరు మార్కు, నవబాబు, పౌలు, కుందా చిన్న, రాఘవులు, మేరిబాబు, రాజేష్, చిన్న, భాస్కర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

సొసైటీ సేవలు ఉపయోగించుకోండి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): రైతులకు అన్నివిధాలా సేవలు అందించేందుకు సొసైటీల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో రూ.45 లక్షల నిధులతో నిర్మించిన సొసైటీ నూతన భవనం ఔట్లెట్ సెంటర్ను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో సొసైటీల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయడమే కాకుండా రైతులకు అవసరమైన ఎరువులు సబ్సిడీపై అందజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సహాయ సహకారాలతో సొసైటీ సేవలతో పాటు రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు కోట్లాది రూపాయల నిధులతో శావల్యాపురం మండలం వేల్పూరులో కోల్డ్ స్టోరేజ, గోదాములు నిర్మించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో రైతులకు అన్నివిధాలా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. సకాలంలో పంట రుణాలు మంజూరు చేయడమే కాకుండా ఇన్పుట్ సబ్సిడీ కూడా అందిస్తున్నట్లు చెప్పారు. సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనుమోలు నానరరెడ్డి, బొల్లాపల్లి సొసైటీ చైర్మన్ దూమావత్ గోవిందునాయక్, నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, గురప్పనాయుడుపాలెం సొసైటీ చైర్మన్ కానాల పున్నారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపీపీ జయశ్రీ వెంకట రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, మండల కన్వీనర్ దండు చెన్నయ్య, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు, అధికారులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



సొసైటీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా , మాజీ ఎమ్మెల్యే మక్కెన

బీఎల్వోలు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెం గ్రామంలో బీఎల్వోలు ఓటర్లు నమోదు సర్వే కార్యక్రమాన్ని తహసీల్దారు షేక్ జాన్సైదులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఓటర్ల సర్వే కార్యక్రమం వచ్చే నెల 21 వరకు ఇంటింటికీ బూత్ లెవల్ అధికారుల చేస్తారని, ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు నకిలీ ఓట్లు తొలగింపు మార్పులు చేర్పులు వందేళ్ళు వయస్సు పైబడిన వారిని గుర్తించటం, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి వారి అభీష్టం మేరకు ఏప్రాంతంలో ఉండాలో అడిగి తెలుసుకొని అక్కడ జాబితాలో ఉంచేలా బీఎల్వోలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ తహసీల్దారు వేముల వెంకట నాగరాజు, వీఆర్వో ఆమల, బీఎల్వో ఉన్నారు.



ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న తహసీల్దారు జాన్సైదులు

ఎన్నో కుటుంబాలకు లబ్ధి

నాదెండ్ల: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నాలుగేళ్ల పాలనలో పూర్తిగా అమలు చేసి ఎన్నికలకు ప్రజల ముందుకు వస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్రెడ్డికి ప్రజలు మరో దఫా అండగా నిలవాలని జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్రావు చెప్పారు. నాదెండ్ల గ్రామంలోని 1వ సచివాలయం పరిధిలో సోమ వారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 1653 గృహాలకు గాను 1150 గృహాలను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు సందర్శించి వారికి అవసరమైన 1556 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఏది అవసరమో వాటిని గుర్తించి ప్రజలకు చేరువ చేస్తున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. సంక్షేమ పథకాలు ఎక్కువ మందికి దరిచేరాలన్న ఉద్దేశంతో వారికి అవసరమైన ధ్రువపత్రాలను ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎప్పటి నుంచో లబ్ధిదారులకు అందని ధ్రువీకరణ పత్రాలను కూడా అధికారులు కేవలం గంటల వ్యవధిలోనే అందిస్తున్నారన్నారు. దీంతో ఆయా పత్రాలు పొందిన వారు వివిధ పథకాలకు అర్హత సాధిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, ఏవో హరిప్రసాద్, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, సర్పంచ్లు పెదమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల సీతారామిరెడ్డి, ఎంపీటీసీలు యల్లారావు, ఏస మ్మ, అంకమ్మ, డీటీ అనురాధ, ఆర్ఐ షేక్ రమీజా, పార్టీ నాయకులు కాట్రగడ్డ రామ కృష్ణయ్య పాల్గొన్నారు.



నాదెండ్లలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న అధికారులు

ఉన్నవలో...

యడ్లపాడు: జగనన్న సురక్ష శిబిరాల్లో పేదలకు రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామని తహసీల్దార్ ఎన్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఉన్నవ గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో వై.హనుమారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో ఇప్పటి వరకు అందని వారికి సైతం సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం 11 రకాల పౌర సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకులు గంటా శంకర్, జెడ్పీటీసీ సభ్యుడు ముక్తావాసు, మర్రిపాలెం పీఏసీఎస్ చైర్మన్ ఒడుగంటి పూర్ణయ్య, సర్పంచ్ దంటూ సరళ, ఉపసర్పంచ్ సోహెచ్ శ్రీధర్, ఎంపీటీసీ సభ్యులు గుత్తి రమాదేవి, వైఎస్సార్సీపీ గ్రామకన్వీనర్ సామినేని రాఘవయ్య, నియోజకవర్గ సచివాలయ ఇన్ఛార్జి విడదల రవి శ్రీనివాస్, గోగినేని శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి జయబాబు, ఈవోపీఆర్డీ వరుధిని, హౌసింగ్ ఏఈ బాష పాల్గొన్నారు.

నేడు కొత్తలూరులో జగనన్న సురక్ష

శావల్యాపురం: మండలంలోని కొత్తలూరు గ్రామసచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పి. సీతారామయ్య తెలిపారు. మండలంలో 11 గ్రామసచివాలయాలు ఉండగా ఇప్పటి వరకు 9 గ్రామసచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తయ్యిందని ఆయన పేర్కొన్నారు.

నూరుశాతం రికవరీ ఉండాలి

బొల్లాపల్లి : మండల కేంద్రంలోని వెలుగు పథకం కార్యాలయంలో గ్రామ సమాఖ్య సంఘాల సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం పి.రంగారెడ్డి మాట్లాడుతూ స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ రుణాలను 100 శాతం రికవరీ చేయాలని అన్నారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారు తిరిగి రుణాలు పొందవచ్చని తెలిపారు. జీవనోపాధుల పథకంలో భాగంగా పాడి గేదెలు వంద, గొర్రెలు, మేకలు, పాటేలు పిల్లలు 200 యూనిట్లు మంజూరయ్యాయని, లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖలతో కలిసి సర్వేలు నిర్వాహణ ఉంటుందని, ఫుడ్ న్యూట్రీషియన్ హెల్త్ పర్స్ పై రక్తహీనత ఇబ్బందులు ఎదుర్కొనేవారిని గుర్తించి జాబితా తయారు చేయడం, ఈ టీమ్లో వీవోఏతో పాటు ఏఎన్ఎం, అంగన్వాడీలు కలిసి సర్వే ఉంటుందన్నారు. 5,6,7,8,9 తరగతుల డ్రాపౌట్స్ విద్యార్థులను గుర్తించాల్సి ఉందన్నారు. సమీక్షలో సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలు ఆరంభం



ప్రత్యేక అలంకరణలో పీర్లు



పీర్ల చావిడిలో పీర్లు

శావల్యాపురం: మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. పీర్ల సవాడిలో పీర్లను ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేపడుతున్నారు. మంగళవారం సాయంత్రం చిన సరిగత్ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పీర్లు ఎత్తుకొని నిప్పుల గుండల్లో నడవటం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 28న పెద సరిగత్ వేడుకల సందర్భంగా నిప్పుల గుండలో నడిచి అనంతరం గ్రామ పురవీధుల్లో పీర్లను సూర్యదయం వరకు మేళాలతో ఊరేగిస్తారు. చివరిరోజు ఈనెల 29న సాయంత్రం 3 గంటల నుంచి సంప్రదాయ మేళాతాళాలు కనకత ప్పట్లు నడుమ పీర్లను గ్రామపురవీధుల్లో ఊరేగింపుతో అనంతరం పండుగ వేడుకలు ముగుస్తాయని పీర్లు నిర్వాహకులు తెలిపారు. కులమతాలకు అతీతంగా వేడుకలు జరపటం విశేషం. ముస్లిం సోదరులు పీర్లను అలంకరణ చేసి నూరుబాష సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక దువా నిర్వహించారు. మొహర్రం సందర్భంగా పీర్ల సవాడిని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు.

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల, సంతగుడిపాడు, రొంపిచర్ల, మునమాక, అన్నవరం, కొత్తపల్లి, ఎడ్వర్డ్పేట గ్రామాల్లో మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పీర్లచావిడిలలో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఐదో సర్గత్ను పురస్కరించుకొని ఆదివారం రాత్రి నుండే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆరో సర్గత్ను పురస్కరించుకొని సోమవారం పీర్ల చావిడిలలో అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విప్పర్లపల్లి గ్రామంలో ముస్లిం యువకులు పెద్దపులి, వేటగాడు వేషధారణతో డప్పు, వాయిద్యాల మధ్య సందడి చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నరసరావుపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన పట్టణంలోని బరంపేటలో సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని ఇస్సప్పాలెం గ్రామానికి చెందిన కావులపల్లి సత్యనారాయణరెడ్డి ద్విచక్ర వాహనంపై బరంపేట బైపాస్లో వస్తుండగా కేఎస్ఆర్ ఫంక్షన్ ప్లాజ్ సమీపంలో కుక్క అడ్డుగా వచ్చింది. దానిని తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పడంతో ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడ్డాడు. తలకు తీవ్రగాయం కావడంతో మృతి చెందాడు. మృతుడు సత్యనారాయణరెడ్డి ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు.

భాగస్వామ్యంతోనే డెంగీ నివారణ



అల్లూరివారిపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

నరసరావుపేటరూరల్: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. డెంగీ నివారణ మాసోత్సవంలో భాగంగా మండలంలోని అల్లూరివారిపాలెంలో డెంగీ వ్యాధిపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదని తెలిపారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చేస్తే దోమ పుట్టదని, దోమతెరలు, మెష్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దోమలు కుట్టవని తెలిపారు. దీనిని పాటించడం ద్వారా డెంగీ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. సమాజ భాగస్వామ్యంతోనే డెంగీ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ ప్రసన్న ఆశ వర్కర్లు పాల్గొన్నారు.